ఆంధ్రజ్యోతి
andhrajyothy.com మంగళవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 30.1, కనిష్ఠం 23.5





అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

అభివృద్ధి పనుల్లో జాప్యం వద్దు

- అధికారులతో సమీక్షలో కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

నిజామాబాద్ అర్బన్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో చేపట్టే రోడ్ల విస్తరణ, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించి జాప్యానికి తావులే కుండా భూసేకరణ ప్రక్రియ, చెల్లింపులు త్వరితగతిన జరిగేలా చొరవ చూపాలని కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో రోడ్ల విస్తరణ, రైల్వే పనులు, నీటిపారుదల, జాతీయ రహదారులు, పరిశ్రమల స్థాపన తదితర వాటికి అవసరమైన భూసేకరణపై సంబంధిత అధికారులతో శాఖల వారీగా కలెక్టర్ మంగళవారం సమీక్షించారు. గతంలో నిర్వహించిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలును సమీక్షించి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భూసేకరణపై ప్రతీవారం సమీక్ష నిర్వహిస్తామని ఎప్పటికప్పుడు ప్రగతి కనిపించేలా కృషి చేయాలన్నారు. బోధన్-బాసర-భైంసా రోడ్డు నిర్మాణానికి సేకరించిన భూమికి సంబంధించిన చెల్లింపులు త్వరితగతిన జరిగేలా చూడాలన్నారు. 63వ నెంబర్ జాతీయ రహదారి విస్తరణ, అభివృద్ధి, జాన్కంపేట్, బాసర రోడ్డు వెడల్పు, నిజామాబాద్ - నర్సీ రోడ్డు మార్గంలో అర్సపల్లి వద్ద ఆర్‌యుబి నిర్మాణం, మేడ్చల్ నుంచి ముద్కేడ్ వరకు రైల్వే డబ్లింగ్, సిద్ధాపూర్ రిజర్వాయర్ నిర్మాణం తదితర పనులకు సంబంధించి సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్, ఆర్మూర్, నిజామాబాద్ ఆర్డీవోలు రాజేందర్‌కుమార్, రాజాగౌడ్, రైల్వే, ఆర్‌అండ్‌బీ, జాతీయ రహదారులు, ఇరిగేషన్, టీజీఐఐసీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

భూ భారతి దరఖాస్తులను అప్‌లోడ్ చేయాలి

ఇందల్వాయి, జూలై 1 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ సదస్సులో తీసుకున్న భూ భారతి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని తహసీల్దార్ కార్యాలయం, సొసైటీ గోదాం, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల, పశువుల ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. సొసైటీ గోదాంలో రైతులకు సరిపడా విత్తనాలు, యూరియా బస్తాలను అందుబాటులో ఉంచాలన్నారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. ట్రైబల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అన్ని వసతులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం దృష్ట్యా పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కలు లేకుండా చూడాలన్నారు. ఇందల్వాయిలో శిథిలావస్థకు చేరిన ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రిలో నెల కొన్న సమస్యలను వైద్య సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ వెంకట్రావ్, ఎంపీడీవో అనంతరావు ఉన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నిజామాబాద్ అర్బన్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): మైనార్టీల అభ్యున్నతిని కాంక్షిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ తారిక్ అన్సారి సూచించారు. మంగళవారం ఆయన నగరానికి విచ్చేసిన సందర్భంగా ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డితో పాటు ఇతర జిల్లా అధికారులు స్వాగతం పలికి అనంతరం భేటీ అయ్యారు. జిల్లాలో మైనార్టీ వర్గాల స్థితిగతులను, మైనార్టీల కోసం ఉద్దేశించిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. మహిళా సాధికారత దిశగా

మిగతా 6వ పేజీలో...



- ఆర్మూర్‌లో యూరియా టోకెన్ల కోసం ఎగబడుతున్న రైతులు

జిల్లాలో యూరియా కొరత

జిల్లాలో వానాకాలం పంటల సాగు ఊపందుకుంది. ఇప్పటికే రైతులు ఆరుతడి పంటలను విస్తారంగా సాగుచేస్తున్నారు. పంటలు కలుపునకు వస్తుండడంతో యూరియాకు డిమాండ్ నెలకొనగా యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు సొసైటీల వద్ద బారులు తీరుతున్నారు. డిమాండ్‌కు తగ్గట్టుగా యూరియాను సరాఫరా చేయడం లేదని రైతులు మండి పడుతున్నారు. పలు సొసైటీల వద్ద రైతులు ఆందోళన చేపడుతుండగా మరికొన్ని చోట్ల రాస్తారోకోలు నిర్వహిస్తున్నారు. అలాగే ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా నిల్వలు ఉన్నప్పటికీ కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారని, ఇతర ఎరువులను కొంటేనే యూరియా ఇస్తామంటూ ప్రైవేట్ డీలర్లు మెలికలు పెడుతున్నారని రైతులు వాపోతున్నారు. అధిక ధరలకు యూరియా విక్రయిస్తూ దోపిడీ చేస్తున్నారని రైతులు మండిపడుతున్నారు. ఇంత జరుగుతున్నా వ్యవసాయ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

- సొసైటీలలో రైతులకు సరిపడా దొరకని ఎరువులు
- యూరియా కోసం సొసైటీల ఎదుట బారులు
- మరికొన్నిచోట్ల రైతుల ఆందోళనలు, రాస్తారోకోలు
- కృత్రిమ కొరత సృష్టిస్తున్న ప్రైవేట్ డీలర్లు
- పట్టించుకోని జిల్లా వ్యవసాయశాఖాధికారులు



ఆర్మూర్‌లో సహకార సంఘం ఎదుట ఆందోళన చేస్తున్న రైతులు

ఆర్మూర్ టౌన్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): రైతుల కాయకష్టం చేసి సాగు చేసి పండించే పంటలకు సరిపడా యూరియా లభించకపోవడంతో జిల్లాలోని రైతులు ఆందోళన చెందుతున్నారు. రెండు నెలలుగా యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. మంగళవారం ఆర్మూర్ పట్టణంలోని పీఏసీఎస్ సొసైటీలోకి ఒక్క లోడ్ సుమారు 400 బస్తాలు రావడంతో 400 మంది రైతులు టోకెన్‌ల కోసం ఒకరిపై ఒకరు తోపులాట చేసుకున్నారు. ఒక రైతుకు రెండు నుంచి మూడు బస్తాలు మాత్రమే లభించాయి. సుమారు వందమంది రైతులకు యూరియా లభించింది. దీంతో మిగతా రైతులు సొసైటీ ఎదుట ఆందోళన చేపట్టారు. తమకు తక్షణమే యూరియాను తెప్పించాలని సొసైటీ కార్యదర్శి రాజేశ్వర్‌కు విన్నవించారు. ప్రస్తుతం వరి, మొక్కజొన్న, పసుపు, సోయాబీన్ పంటలలో కొన్ని మండలల్లో నాట్లు వేయగా మరికొన్ని మండలాల్లో వేయాల్సి ఉంది. వేసిన పంటకు తొలిదశలో యూరియా అందకపోవడంతో దిగుబడి తగ్గిపోయే ప్రమాదం ఉంది. దీంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు. పంట తొలిదశ నుంచి పంట చేతికి వచ్చే వరకు ఎకరానికి సుమారు 3 నుంచి 4 సంచుల యూరియాను రైతులు చల్లాల్సి వస్తోంది. జిల్లాలో రైతులు వరి, మొక్కజొన్న, సోయాబీన్, పసుపు పంటలతో పాటు అంతర్ పంటలు ఎక్కువగా పండిస్తారు. ఒక్క ఆర్మూర్ నియోజకవర్గంలో వరిపంట 17650 ఎకరాలు, మొక్కజొన్న పంట 9645 ఎకరాలు, పసుపు పంట 6545 ఎకరాలు, సోయాబీన్ పంట 2205 రైతులు పండిస్తున్నారు. యూరియాను వరి, మొక్కజొన్న, సోయాబీన్, పసుపు పంటలకు తొలి మలిదశలో యూరియాను ఉపయోగిస్తారు. పంటకు తొలిదశలోనే యూరియా లభించకపోవడంతో పంట చేతికచ్చే వరకు యూరియా కొరత ఏర్పడుతుందోనని ఆందోళనకు గురవుతున్నారు. జిల్లాలోని ఏ ఒక్కగ్రామానికి యూరియా వచ్చిన పక్క గ్రామాల వారు తమ బంధువుల ద్వారా యూరియాను కొనుగోలు చేసుకొని తెచ్చుకుంటున్నారు.



సరిపడా యూరియాను అందించాలి..

: సిద్దపురం శేఖర్, రైతు (ఆర్మూర్)

సొసైటీ పరిధిలో రైతులకు సరిపడా యూరియాను అందించాలి. మొక్కజొన్న పంట వేసి సుమారు పదిహేను రోజులు అవుతుంది. తొలిదశకు యూరియా అందుబాటులో లేకపోవడం ఆందోళనకు గురిచేస్తోంది.



పంటల సాగు ఇబ్బందిగా మారింది..

: గోర్త గంగాధర్, రైతు (ఆర్మూర్)

ప్రభుత్వం వర్షాకాలం సీజన్‌కు సరిపడా యూరియా అందుబాటులో ఉంచకపోవడంతో పంటల సాగులో ఇబ్బందిగా మారింది. వరి, మొక్కజొన్న, పసుపుతో పాటు పశుగ్రాసం పెంపకానికి యూరియా తప్పనిసరిగా అవసరం.

గ్రూపు రాజకీయాలు పక్కన పెట్టి

సమన్వయంతో పనిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క, చిత్రంలో షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్, ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డి, మదన్ మోహన్‌రావు, వెడ్మ బొజ్జు, డాక్టర్ సంజయ్

- గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం కాస్త కూలేశ్వరం అయ్యింది
- ఈ నెల 4న హైదరాబాద్‌లో ఏఐసీసీ అధ్యక్షుడి సభను విజయవంతం చేయాలి
- నిజామాబాద్, జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి సీతక్క
- పదేళ్లలో రాష్ట్రాన్ని బీఆర్‌ఎస్ సర్వనాశనం చేసింది : షబ్బీర్ అలీ

డిచ్‌పల్లి, జూలై 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గ్రూపు రాజకీయాలను పక్కన పెట్టి సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క అన్నారు. మండలంలోని బర్ధిపూర్ శివారులో గల ఈవీఎమ్ గార్డెన్‌లో మంగళవారం నిర్వహించిన నిజామాబాద్, జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నిధులు, నియామకాలు అని చెప్పిన గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిధులను కేసీఆర్ కుటుంబ సభ్యులకు, నీళ్లను కేసీఆర్ ఫాం హౌజ్‌కు తరలించారని, గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కూలేశ్వరం అయిందని విమర్శించారు. కేసీఆర్ వరి వేస్తే ఉరి అని రైతులను ఎద్దేవా చేశాడని, కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాలకు రూ.500 అదనంగా బోనస్ ఇస్తుందన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా ఈ నెల 4న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న పార్టీ సమావేశానికి ప్రతి ఒక్కరూ తరలివచ్చి విజయవంతం చేయాలని సీతక్క పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్ పదేళ్ల కాలంలో 93 వేల ఇళ్లు మాత్రమే మంజూరు చేసి సగానికి పైగా బిల్లులు పెండింగ్‌లో ఉంచిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నియోజకవర్గానికి 3500 ఇంది రమ్మ ఇళ్లు మంజూరు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని ఆమె కోరారు.

రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది బీఆర్‌ఎస్సే

: ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని బీఆర్‌ఎస్ సర్వనాశనం చేసిందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ విమర్శించారు. డబుల్ ఇంజన్ సర్కార్ అధికారంలో ఉన్న రాష్ట్రంలో బీజేపీ నాయకులు ఏమి సాధించారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నీరు



సమావేశంలో మాట్లాడుతున్న షబ్బీర్ అలీ

వాడకపోయిన వరి సాగులో రాష్ట్రం నెంబర్ వన్‌గా నిలిచిందన్నారు. 9రోజుల్లో రూ.9వేల కోట్లు రైతులకు రైతు భరోసా నిధులు అందించి ఇచ్చిన మాట నిలుపుకొందని ఆయన అన్నారు.

ఖర్గే సభను విజయవంతం చేయాలి..

: బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

ఈ నెల 4న హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే సభను విజయవంతం చేయాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. పదేళ్ల కాలంలో అప్పటి సీఎం కేసీఆర్ వ్యవస్థను సర్వనాశనం చేశారని అన్నారు. ప్రతి ఒక్కరూ సభకు హాజరు కావాలని ఆయన కోరారు. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ... సమావేశానికి ఒక్కో నియోజకర్గం నుంచి 500 మంది తరలిరావాలని ఆయన కోరారు. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ... అన్ని విభాగాల నుంచి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ సభను విజయవంతం చేయాలని రాజ్యాంగ హక్కులను కాపాడాలన్నారు. పసుపు బోర్డు ద్వారా రైతుల కల నెరవేరలేదని, ఇప్పటి వరకు మూడు సార్లు పసుపు

మిగతా 6వ పేజీలో...

బాబ్లీ ప్రాజెక్టు గేట్ల ఎత్తివేత

- 14 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేసిన అధికారులు



మహారాష్ట్రలోని బాబ్లీ ప్రాజెక్టు నుంచి విడుదలవుతున్న నీరు

మెండోర, జూలై,1 (ఆంధ్రజ్యోతి): సుప్రీకోర్టు ఆదేశాల మేరకు సీడబ్ల్యూసీ ఈఈ పర్యవేక్షణలో మహారాష్ట్రలోని బాబ్లీ ప్రాజెక్టు 14 గేట్లను ఎత్తి దిగువకునీటిని విడుదల చేశారు. మంగళవారం ఎస్సారెస్పీ అధికారుల బృందం బాబ్లీ ప్రాజెక్టుకు చేరుకుని సీడబ్ల్యూసీ ఈఈ ప్రాన్స్ క్లిన్ సమక్షంలో ప్రాజెక్టు గేట్లను ఎత్తివేశారు. దీంతో బాబ్లీ నుంచి వచ్చే నీరు శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో చేరుకుంటుందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ఎస్సారెస్పీ పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగుల 80 టీఎంసీలు కాగా, మంగళవారం సాయంత్రానికి 1064. 90 అడుగుల 15 టీఎంసీల నీటి నిల్వ ఉందని తెలిపారు. గత సంవత్సరం ఇదే రోజున 1059.90 అడుగుల 10 టీఎంసీల నీటి నిల్వ ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సారెస్పీ ఎస్ఈ శ్రీనివాస్ రావు గుప్తా, ఈఈ చక్రపాణి, బాబ్లీ ప్రాజెక్టు ఈఈ బానసోడ్, ఎస్సారెస్పీ డీఈ రవి పాల్గొన్నారు. కాగా, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుపై మహారాష్ట్ర ప్రభుత్వం బాబ్లా ప్రాజెక్టును నిర్మించడంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోర్టును ఆశ్రయించింది. దీంతో జూలై 1న 14 గేట్లు ఎత్తి అక్టోబరు 29 గేట్లను కిందికి దింపాలని సుప్రీకోర్టు తీర్పు ఇచ్చింది.



- కందకుర్తి వద్ద ప్రవహిస్తున్న గోదావరి

కందకుర్తికి చేరుకున్న బాబ్లీ నీరు

రెంజల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు ఒప్పందం ప్రకారం జల వనరుల శాఖ అధికారులు మంగళవారం మహారాష్ట్రలోని బాబ్లీ ప్రాజెక్టు గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. దీంతో నిన్న, మొన్నటి వరకు నీటి మట్టం లేని కందకుర్తికి గోదావరికి నీరు చేరింది. బాబ్లీ గేట్ల ఎత్తివేతతో కందకుర్తి జల కళను సంతరించుకుంది. కందకుర్తి గోదావరి పరీవాహక ప్రాంతం గుండా శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు నీరు చేరుకుంటుంది. బాబ్లీగేట్లు ఎత్తివేయడంతో నీటి ప్రవాహం ఎక్కువగా ఉంటుందని తహసీల్దార్ శ్రావణ్ కుమార్, ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. నీటి ప్రవాహనాన్ని పరిశీలించారు. పశువుల కాపర్లు ఇటు వైపుగా రాకూడదని సూచించారు. ఇందులో ఇన్‌చార్జి ఎంపీడీవో రఫీ, పంచాయతీ కార్యదర్శి నవీన్, రెవెన్యూ, పోలీసు సిబ్బంది ఉన్నారు.

జిల్లాలో మోస్తరు వర్షం

- లోతట్టు కాలనీలు జలమయం
- జిల్లా వ్యాప్తంగా 178.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు



- నగరంలో జలమయమైన రోడ్లు

నిజామాబాద్ అర్బన్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): గత కొన్ని రోజులుగా వర్షాల కోసం ఎదురు చూస్తున్న జిల్లా రైతాంగానికి గత రెండు రోజులుగా జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షం కొంత ఊరటనిచ్చింది. సోమవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు వర్షం కురవగా మంగళవారం ఉదయం నుంచి జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో వర్షం కురిసింది. జిల్లాలోని బోధన్, వర్ని, రుద్రూర్, కోటగిరి, నవీపేట్, నందిపేట్, మోర్తాడ్, ఆర్మూర్‌తో పాటు నిజామాబాద్ నగరంలోనూ మంగళవారం వర్షం కురిసింది. గత కొద్దిరోజులుగా వర్షాలు లేక వ్యవసాయ పనులు అంతంత మాత్రంగానే ప్రారంభం కాగా గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో అన్నదాతలు తమ వ్యవసాయ పనులను ముమ్మరం చేశారు. జిల్లా వ్యాప్తంగా రైతులు వ్యవసాయ పనులను ప్రారంభించారు. కొన్నిచోట్ల వరి నారు సిద్ధం కాగా రైతన్నలు నాట్లు మొదలు పెట్టారు. సోమవారం సాయంత్రం నుంచి మంగళవారం వరకు జిల్లా వ్యాప్తంగా 178.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా రేంజల్‌లో 20.5 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. ధర్పల్లిలో 13.9, భీంగల్‌లో 9.5, జక్రాన్‌పల్లిలో 9.0, నిజామాబాద్ రూరల్‌లో 8.8, సిరికొండలో 7.9, పోతంగల్‌లో 7.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

నగరంలో జలమయమైన రోడ్లు

సుభాష్‌నగర్: నగరంలో మంగళవారం సాయంత్రం ఎడతెరపి లేకుండా వర్షం కురిసింది. సుమారు 4గంటల ప్రాంతం నుంచి రాత్రి వరకు ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తూనే ఉంది. ఈ వర్షం కారణంగా ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. కార్యాలయాలు, పాఠశాలల నుంచి ఇంటికి వెళ్లేందుకు ప్రజలు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. రోడ్లపైన నీళ్లు ప్రవహించడంతో వాహనదారులే, పాదచారులు ఇబ్బంది పడ్డారు. కొన్నిచోట్ల డ్రైనేజీ నీరు రోడ్లపై ప్రవహించింది.





- నగరంలో కురుస్తున్న వర్షం

ఇందిరమ్మ ఇళ్ల పనులను వేగవంతం చేయాలి

● బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో



ఇందిరమ్మ ఇళ్లను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

బోధన్‌రూరల్,జూలై1(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలోని వార్డు నెంబర్ 6తో పాటు తదితర వార్డులను ఆయన సందర్శించారు. ఇందిరమ్మ పథకానికి అనుగుణంగా మంజూరైన ఇళ్ల నిర్మాణ స్థితిని సబ్ కలెక్టర్ స్వయంగా పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. నిర్మాణ పనుల పురోగతి, లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. పథకంలో నిధుల విడుదల విధానం గురించి స్పష్టంగా లబ్ధిదారులకు వివరించారు. నిర్మాణం ప్రతి దశ పూర్తయిన తర్వాత సంబంధిత మార్గదర్శకాల ప్రకారం మంజూరైన మొత్తం దశల వారిగా విడుదల చేయడం జరుగుతుందని లబ్ధిదారులకు తెలిపారు. ఆయన వెంట ఇరిగేషన్ ఏఈతో పాటు అధికారులు, మాజీ కౌన్సిలర్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి అండగా ఉంటాం



బస్వాపూర్‌లో మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

భిక్కనూరు, జూలై 01(ఆంధ్రజ్యోతి): ఇటీవల రోడ్డుప్రమాదంలో మృతి చెందిన భిక్కనూరు మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన యువకుడు ఒంటెద్దు శేఖర్ కుటుంబానికి తాము అండగా ఉంటామని బస్వాపూర్ యూత్ ఫర్ యూనిటీ ప్రతినిధులు అన్నారు. మంగళవారం యూత్ ఫర్ యూనిటీ ఆధ్వర్యంలో సేకరించిన రూ.24వేల నగదు, నెలకు సరిపడా వంట సామాగ్రిని మృతుడి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూత్ ఫర్ యూనిటీ రాజకీయాలకు అతీతంగా పనిచేస్తుందని గ్రామంలో ఎవరు ఇబ్బందుల్లో ఉన్న తాము అండగా ఉంటామన్నారు. ప్రతిఒక్క ద్విచక్రవాహనదారుడు ముఖ్యంగా యువత తప్పకుండా బైక్‌పై వెళ్లే సమయంలో హెల్మెట్ ధరించాలని, అతివేగం మానుకోవాలని కోరారు. నిబంధనలు పాటించకుండా వాహనాలను నడిపి ప్రమాదానికి గురై కుటుంబసభ్యులకు తీరని శోకాన్ని మిగిల్చవద్దన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ యూనిటీ ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వన మహోత్సవం



కోటగిరిలో మొక్కలు నాటుతున్న దృశ్యం

కోటగిరి,జూలై1(ఆంధ్రజ్యోతి): కోటగిరి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. లయన్స్ క్లబ్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. రోగులకు పండ్లను పంపిణీ చేశారు. డాక్టర్స్ డేను పురస్కరించుకుని కోటగిరి వైద్యాధికారి సుప్రియను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు పత్తి లక్ష్మణ్, హన్మంత్ రావు, శ్రీనివాస్, నిశాంత్, అనిల్, ఉదయ్ భాస్కర్, కూచి సిద్దు, బీర్కూర్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఒకరికి ఏడు రోజుల జైలు

నవీపేట,జూలై1(ఆంధ్రజ్యోతి):మండలంలోని నాగేపూర్‌కు చెందిన పండనోళ్ల రాజు ఇటీవల మద్యం తాగి ద్విచక్ర వాహనం నడుపగా డ్రంకెన్‌డ్రైవ్‌లో అతనిని పట్టుకోవడం జరిగిందని ఎస్సై వినయ్ తెలిపారు. సోమవారం రాజును కోర్టులో హాజరుపర్చగా స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ న్యాయాధికారి నూర్జహాన్ బేగం ఏడు రోజుల జైలు శిక్ష విధించడం జరిగిందని ఎస్సై పేర్కొన్నారు. మద్యం తాగి వాహనం నడపడం చట్టరీత్యా నేరమని ఎస్ఐ తెలిపారు.

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

భీమ్‌గల్, జూలై,1 (ఆంధ్రజ్యోతి): ఈనెల 9న చేపట్టే సార్వత్రిక సమ్మెను ప్రతి ఒక్క కార్మికురాలు హాజరై విజయవంతం చేయాలని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు దేవగంగు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణ కేంద్రంలో ప్రాజెక్ట్ పరిధిలోని ఆయా విభాగాల కార్మికులు, అంగన్‌వాడి టీచర్లతో సమావేశం నిర్వహించారు.సమ్మెను విజయవంతం చేయటా నికి సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. కన్వీనర్‌గా ప్రమీల, కోకన్వీనర్‌గా లావణ్య, సభ్యులుగా గంగాలక్ష్మీ, ఓంకార్, లావణ్యలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఏఐటీ జిల్లా నాయకుడు రమేష్ బాబు, అంగన్‌వాడి యూనియన్ నాయకులు జ్యోతి, భాగ్య, అనురాధ,సమత, సంధ్య, ఆశావర్కర్లు హేమలత, లక్ష్మీ, లత, తదితరులు పాల్గొన్నారు.

దాబా హోటళ్లలో మద్యం తాగడం నిషేధం

పెద్దకొడప్‌గల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం పరిధిలో గల దాబా హోటళ్లలో మద్యం తాగడం నిషేధిస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు. 161వ జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న దాబా హోటళ్లతో పాటు మండల పరిధిలో గల ఇతర దాబాలలో వాటి యజమానులు మద్య నిషేధం జరిగేలా చూసుకోవాలని ఆదేశించారు. దాబాలలో మద్యం సిట్టింగ్‌లు నిర్వహిస్తే కేసులు నమోదు చేయడంతో పాటు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దాబాలు నిర్వహిస్తున్న వాటి యజమానులను మంగళవారం తహసీల్దార్ దశరథ్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, దీంతో పాటుగానే ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడుపాలని సూచించారు.

అంటు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జుక్కల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం సీజన్‌లో అంటూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. మంగళ వారం జుక్కల్ మండలం బంగారు పల్లి గ్రామంలో వైద్య శిబిరంను సందర్శించి అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో మురుగునీరు వెళ్లేలా చూడాలని ఆయన పంచాయతీ సిబ్బందికి ఆదేశించారు. దోమలు కుట్టకుండా పలు జాగ్రత్త పాటించాలని ఆయన తెలిపారు.

17 వేల ఉచిత పుస్తకాలు పంపిణీ

జుక్కల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): జుక్కల్ మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు 17 వేల ఉచిత పుస్తకాలను పంపిణీ చేసినట్లు మండల విద్యాధికారి తిరుపతయ్య పేర్కొన్నారు. మండలంలో 20 వేల పుస్తకాలు ప్రతిపాదనలు పంపగా అధికారులు 17 వేల పంపించినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. మిగతా పుస్తకాలు రావాల్సి ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రభుత్వం పంపిణీ చేసిన ఉచిత పుస్తకాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత చదువులు చదవాలని ఆయన అన్నారు.



ఆర్మూర్‌లో వైద్యులను సన్మానిస్తున్న దృశ్యం



జీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డాక్టర్లను సన్మానిస్తున్న నివేదన్ గుజరాతి



నవీపేట సీఎస్‌సీలో డాక్టర్లను సన్మానిస్తున్న దృశ్యం

జిల్లా అంతటా ఘనంగా డాక్టర్స్ డే

ఆర్మూర్ టౌన్, జూలై,1 (ఆంధ్రజ్యోతి) : మున్సిపల్ పరిధిలోని లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యులు ప్రమిదారెడ్డి, అమృతరాంరెడ్డి, అజయ్, స్రవంతి రెడ్డి, స్నేహ, అపర్ణ, గీత, పల్లవి, దీక్షిత, దీప్తి, సతీష్, ప్రవీణ్‌కుమార్, రాజేష్ లను పట్టుశాలువ, మెమెంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ అధ్యక్షుడు ఆకుల రాజు, కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి గోపి కృష్ణ, సభ్యులు చేపూర్ గణేష్, గుజరాతి నివేదన్, పోల్కం వేణు, రామకృష్ణ, ప్రకాశ్, రాజేశ్, సంతోష్‌కుమార్,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

● జీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ..

పట్టణంలోని జీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే, చార్టెడ్ అకౌంటెంట్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రముఖ వైద్యులకు, చార్టెడ్ అకౌంటెంట్‌లను పట్టుశాలువతో సన్మానించి మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ నివేదన్ గుజరాతి సభ్యులు బేల్దారి శ్రీనివాస్, బీజే దయానంద్, సునీల్, డొండి నారాయణ వర్మ, కాశినాద్, దుర్గప్రసాద్, కోలుశేఖర్, కరణ్, పాల్గొన్నారు.

● లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ..

పట్టణంలోని డాక్టర్స్‌డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వ ర్యంలో పలువురు డాక్టర్లను పట్టుశాలువ, మెమెంటోలతో ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ అధ్యక్షుడు మ్యాక శ్రీకాంత్, కార్యదర్శి సీహెచ్ నారాయణరావు, కోశాధికారి గుర్రం విజయానంద్, చెరుకు పృథ్వీరాజ్, మోహన్‌దాస్, శశికాంత్‌రెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

● అఖిలపక్షం ఆధ్వర్యంలో ..

పట్టణంలోని డాక్టర్స్ డే సందర్భంగా అఖిల పక్షం ఆధ్వర్యంలో ప్రముఖ డాక్టర్లను అఖిలపక్షం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేయూత స్వచ్ఛంద సంస్థ ద్వారా 35 ఏళ్లుగా ప్రజలకు వైద్యాన్ని అందిస్తున్న డాక్టర్ మధుశేఖర్‌ను పట్టుశాలవ, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మైలారం బాలు, సర్వసమాజ్ అధ్యక్షుడు మందుల బాలు, పీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు కోల వెంకటేష్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నర్మే నవీన్, మాజీ సర్వసమాజ్ అధ్యక్షుడు గుండేడి మహేష్‌రెడ్డి, కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మీసాల రవి, బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ జన్నపల్లి రంజీత్, బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు గుంజాలపృథ్వీ, తెడ్డు రాజు, ఉదయ్,ఉమార్ పాల్గొన్నారు.

కోటగిరి:కోటగిరి మండల కేంద్రంలో మంగళవారం అభయహస్తం సోసైటీ, భవానీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డేను ఘనంగా నిర్వహించారు. డాక్టర్స్ డేను పురస్కరించుకుని వ్యవసాయ మహిళ రైతు కూలీలకు అల్పాహారం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్, అభయ హస్తం ఫౌండేషన్ నిర్వాహకులు బర్ల మధు, మండల కార్యదర్శి విఠల్ గౌడ్, భవానీ లయన్స్ క్లబ్ అధ్యక్షులు అశోక్ గౌడ్, సాయిబాబా, మధు, శ్రీనివాస్, నరేందర్, విజయ్, శ్రీకాంత్, ప్రవీణ్, శివరాజ్ పాల్గొన్నారు.

నవీపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో సోమవారం డాక్టర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో పని చేస్తున్న డాక్టర్లను శాలువా, పూలమాలతో సన్మానించారు. రోగులకు అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు కావ్య, ప్రవళిక, సామ్రాట్ యాదవ్, అరవింద్, సూపర్‌వైజర్ కిషన్, మమత, సిబ్బంది పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి మండలంలోని చౌట్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రలో మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని వైద్య ఆరోగ్య సిబ్బంది ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ బాలి స్పందన ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి పంపిణిచేశారు. అనంతరం జరిగిన సమావేశంలో నేటి సమాజంలో వైద్య పాత్ర అనే అంశంపై పలువురు వైద్యసిబ్బంది ప్రసంగిస్తు వైద్యుల సేవలను కొనియాడారు. అనంతరం అసుపత్రి వైద్యురాలు బాలిస్పందనను శావాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యవిస్తీరణ అధికారి సత్యనారాయణ, ఆరోగ్య పసర్యవేక్షకురాలు స్వరూప ఫార్మసిస్టు అరుణ్, డిఇవో మధు, అసుపత్రి పరిది గ్రామాల వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

బీర్కూర్: బీర్కూర్ మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ప్రైవేట్ వైద్యులను సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. వారికి మెమోంటోలను అందజేశారు. ఇదిలా ఉండగా లయన్స్ క్లబ్ వారు డాక్టర్స్ డే సందర్భంగా బీర్కూర్‌లో పలు కార్యక్రమాలు నిర్వహించారు. మతి స్థిమి తం లేని వారికి, పేద వారికి అన్నం పొట్లాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ రవీందర్ జెట్టి, ట్రెజరర్ మేకల గాలయ్య తదితరులు పాల్గొన్నారు.



చౌట్‌పల్లిలో కేక్‌కట్ చేస్తున్న వైద్య సిబ్బంది



బీర్కూర్‌లో..

పేదల పెళ్లికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కొండంత అండ : ఎమ్మెల్యే

బోధన్‌రూరల్,జూలై1(ఆంధ్రజ్యోతి): పేదింటి ఆడపడుచుల పెళ్లికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం కొండంత అండ అని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎడపల్లి మండల కేంద్రంలో సాలూర మండలానికి చెందిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదింటి ఆడపడుచుల పెళ్లికికల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకంద్వారా రూ.1,00116 అందజేస్తుందన్నారు. ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సాలూర మండల తహసీల్దార్ శశిభూషణ్, సొసైటీ చైర్మన్ అల్లె జనార్ధన్, అల్లె రమేష్, పాటు మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

బోధన్‌రూరల్,జూలై1(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ మాజీ మైనారిటీ అధ్యక్షులు అబీద్ సోఫీ అడ్వకేట్ తన అనుచరులతో కలిసి మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆయనకు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన అబీద్ సోఫీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని, అందుకే మైనారిటీ సోదరులు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. వచ్చే స్థానిక సంస్థగత ఎన్నికలలో మైనారిటీల ఓట్లు కాంగ్రెస్ పార్టీకే పడతాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ పార్టీని వీడి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, మరి కొందరు మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉంది. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, పట్టణ అధ్యక్షులు పాషా మొయినోద్దీన్, మాజీ కౌన్సిలర్లు శరత్ రెడ్డి, దామోదర్, అరికెల నర్సారెడ్డి, పులి శ్రీనివాస్, తలారి నవీన్ తదితరులున్నారు.

దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

● ఏఐటీయూసీ జిల్లా విఠల్ గౌడ్

కోటగిరి,జూలై1(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 9వ తేదీన తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో కోటగిరి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించే సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా విఠల్ గౌడ్ కోరారు. కోటగిరి మండల కేంద్రంలో మంగళవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 9వ తేదిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కోటగిరి తహసీల్దార్ కార్యాలయం వద్ద సమ్మె నిర్వహిస్తున్నామన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11సంవత్సరాలు కావచ్చిన ఇప్పటి వరకు కార్మిక సంక్షేమ బోర్డును నిర్వహించలేకపోవడం సిగ్గుచేటన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువసుందని 8గంటల పని స్థానంలో 12గంటలు పని చేసేలా ఆదేశాలు జారీ చేస్తుండడం సిగ్గుచేటన్నారు. లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేసి కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాములు, గంగాధర్, హన్మాండ్లు, శివరాజ్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ ఆధ్వర్యంలో బహుమతుల పంపిణీ

పెద్ద కొడప్‌గల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): జూలై 01, 2025-26 లయనిస్టిక్ ఇయర్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రీజన్ చైర్‌పర్సన్ అనిత బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా రీజన్ చైర్‌పర్సన్ అనిత మాట్లాడుతూ..ప్రతీ సంవత్సరం జూలై నెల నుంచి లయనిస్టిక్ ప్రారంభం ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు కమల, ఉపాధ్యా యులు కిషోర్‌సింగ్, నాగనాథ్, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ నిర్మాణం సరే..సైడ్ బరముల సంగతి ఎంటీ?

నిజాంసాగర్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): జాతీయ ఉపాధి హామీ పథకం కింద లక్షల రూపాయలు వెచ్చించి సీసీ రోడ్ నిర్మాణం చేశారు. కానీ రోడ్డు కిరువైపులా సైడ్ బరములు మట్టిని వేయాలని ఆలోచన లేకపోవడంతో రహదారి వెంటనే వెళ్లే పాదాచారులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిజాంసాగర్ మండల కేంద్రంలోని అచ్చంపేట రోడ్డు నుంచి పాత బస్టాండ్ వరకు పాత బస్టాండ్ నుంచి వెళ్లే రహదారికి దాదాపు కిలోమీటర్ దూరం గల రహదారిని దాదాపు రూ.60 లక్షల వ్యయంతో సీసీరోడ్ నిర్మాణాన్ని నాలుగు నెలల కిందట పూర్తి చేశారు. పనులు చేపట్టిన సదరు కాంట్రాక్టర్ సీసీ రోడ్డు రహదారికి ఇరు వైపులా సైడ్ బరంలో మట్టిని వేయలేక పోయిన పనులను పర్యవేక్షించిన ఇంజ నీరింగ్ అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారి కిరువైపులా ఉన్న సైడ్ బరములు మట్టిని వేయించాలని కోరుతున్నారు.



బీసీ హాస్టల్ నుంచి గుల్లస్తి రోడ్డుకు కొంత మేరకు సీసీ రోడ్డు నిర్మాణం చేసిన దృశ్యం

మంత్రి సీతక్కను సన్మానించిన నాయకులు



మంత్రి సీతక్కను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

భీమ్‌గల్, జూలై,1 (ఆంధ్రజ్యోతి)జిల్లా ఇన్‌చార్జి మంత్రి ధనసరి సీతక్కను మండల కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన పార్లమెంట్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి వచ్చిన సందర్భంగా మండల అధ్యక్షుడు స్వామి ఆధ్వర్యంలో మంత్రిని సన్మానిం చారు. సన్మానించిన వారిలో కాంగ్రెస్ నాయకులు నర్సయ్య, అనంతరావు, కుంట రమేష్, కన్న సురేందర్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ఆర్మూర్‌టౌన్, జూలై,1 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని కాంతి హైస్కూల్ విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహిం చారు. మంగళవారం లయన్స్ క్లబ్ శుభారంభ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్‌లతో పాటు మెమెంటోలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మేక శ్రీకాంత్, కార్యదర్శి నారాయణగౌడ్, గుర్రం విజయానంద్,చెరుకుపృథ్వీరాజ్,చంద్రశేఖర్,శశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

తగిలేపల్లిలో మత్తడి పోచమ్మ బోనాలు

వర్ని, జూలై 1 (ఆంధ్రజ్యోతి): వర్ని మండలం తగిలేపల్లి గ్రామంలో మంగళవారం మత్తడి పోచమ్మతల్లి పండుగ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో వందలాది మంది మహిళలు బోనాలు ఎత్తి గ్రామ శివారులో గల మత్తడి పోచమ్మ ఆలయానికి, భజా భజంత్రీలతో ఊరేగింపుగా వెళ్లారు. ఆలయంలో కొలువు దీరిన మ్మడి పోచమ్మ తల్లి వస్త్రారణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఏడాది పాటు పిల్లా, పాపలతో తమ కుటుంబాలు చల్లగా ఉండేలా దీవించాలని వేడుకున్నారు. అన్ని కులాల వారు విందు భోజనాలు చేశారు.

పంట పొలాల్లోకి దూసుకెళ్లిన బోలేరో వాహనం

బోధన్‌రూరల్,జూలై1(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణ శివారులోని పాండు ఫారంలో మంగళవారం మధ్యాహ్నం మద్యం తీసుకెళ్తున్న బోలేరో వాహనం పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. డ్రైవర్ అజాగ్రత్తగా నడపడంతో బోలేరో వాహనం పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. విషయం తెలుసుకున్న పోలీసులు,అగ్ని మాపక శాఖ అధికారులు ఘటన స్థలానికి చేరుకున్నారు. బోలేరో వాహనాన్ని క్రేన్ సహాయంతో బయటకు తీశారు. డ్రైవర్ అప్రమత్తంగా లేకపోవడంతో ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలుపుతున్నారు.

సిగాసీ ఫ్యాక్టరీ ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించాలి

జక్రాన్‌పల్లి, జూలై,1 (ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి జిల్లా మున్సిపాలిటి పరిధిలోని పాసం మైలారం లోని సిగాసీ కెమికల్‌ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించాని దీనికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఐఎఫ్‌టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి దాసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పంచాయితీ కార్మికులు గంగాధర్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండ కేజీబీవీని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్

బాల్కొండ, జూలై,1 (ఆంధ్రజ్యోతి): బాల్కొండలోని కస్తూర్బా పాఠశాలను అదనపు కలెక్టర్ అంకిత్ మంగళవారం తనిఖీ చేశారు. వసతి గృహంలోని వంటసరుకులు, బోజన వసతులను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని నాగాపూర్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను ఆయన పరిశీలించారు. అదనపు కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీవో రాజాగౌడ్, తహసీల్దార్ శ్రీధర్ ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఈరవత్రి అనిల్ పరామర్శ



బాధిత కుటుంబాన్ని ఓదారుస్తున్న ఈరవత్రి అనిల్

ఏర్గట్ల, జూలై 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు బాధిత కుంటుంబాలను మం గళవారం టీఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్ పరామర్శించారు. అందులో భాగంగా తడపాకల్ గ్రామానికి చెందిన జింక అనిల్ తండ్రి మృతి చెందగా వారి కుటుంబాన్ని, రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పిట్ల మీణ కుటుంబాన్ని, దోంచంద గ్రామానికి చెందిన పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడెం గంగాప్రసాద్, మాజీ జడ్పిటీసి గుల్లె రాజేశ్వర్, రవి రెడ్డి, రేండ్ల రమేష్, మునీర్, సుంకేట రవి, ముత్యం రెడ్డి, సుంకేట శ్రీనివాస్, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

హున్సాలో ఘనంగా బోనాల పండుగ

బోధన్‌రూరల్,జూలై1(ఆంధ్రజ్యోతి): సాలూర మండలంలోని హున్స గ్రామంలో మంగళవారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ దేవతలు పోచమ్మ, మహలక్ష్మి ఆలయాలకు ప్రతి ఇంటి నుండి మహిళలు డప్పువాయిద్యాలతో బోనాలతో ఊరేగింపుగా ఆలయాలకు చేరుకున్నారు. అమ్మవార్లకు నైవేద్యం సమర్పించి ఒడిబియ్యం నింపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురియాలని, పాడిపంటలు బాగుండాలని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు తదితరులున్నారు.

అంకాపూర్ ఆశ్రమంలో అన్నదానం

ఆర్మూర్ రూరల్, జూలై,1 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మండలం అంకాపూర్‌లోని ప్రొద్దుటూరి సదానందరెడ్డి వృద్ధాశ్రమంలో మంగళవారం అన్నదానం నిర్వహించారు. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జి. రాజన్న జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి గ్రామస్థులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆశ్రమంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుబాయి రాజన్న, రాజారెడ్డి, గంగాదేవి యూత్ అధ్యక్షుడు వినోద్‌రెడ్డి, రాజేశ్, రాజలింగం, గంగారెడ్డి, అనంత్‌రెడ్డి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు మిసిమి విద్యార్థి

కమ్మర్‌పల్లి, జూలై 1 (ఆంధ్రజ్యోతి):జాతీయస్థాయి అండర్ 19 క్రికెట్ పోటీలకు కమ్మర్‌పల్లి మిసిమి ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న ఉప్లూర్ గ్రామానికి చెందిన యెనుగందుల సౌమిత్ జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక అయి నట్లు పాఠశాల కరస్పాండెంట్ బాలి రవీందర్ తెలిపారు ఈ మెరకు పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక అయిన విద్యార్థి సౌమిత్ పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు సంజీవ్‌ను పాఠశాల కరస్పాండెంట్ బాలి రవిందర్, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

వర్ని,జూలై1(ఆంధ్రజ్యోతి): వర్నిలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు. శంబారంగ్‌లో భా గంగా అధ్యక్షుడు అతిమెల నగేష్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. హరిత హారంలో భాగంగా పండ్ల, కొబ్బరి చెట్లు నాటారు. నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.



నిరుపయోగంగా ఉన్న రాజంపేట బస్టాండ్

బస్టాండ్ ఉన్నా.. ప్రయోజనం సున్నా!

- మూగజీవాలకు నిలయంగా రాజంపేట బస్టాండ్
- తాత్కాలిక బస్టాండ్‌లోనూ షెల్టర్ కరువు
- రోడ్డుపై నిలుచుంటున్న ప్రయాణికులు

రాజంపేట,జూలై 1(ఆంధ్రజ్యోతి): రాజంపేట మండలకేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో మూగజీవాలకు నిలయంగా మారింది. మండల కేంద్రంలోనిచౌరస్తాలో రోడ్డుపై ఎండా, వానకు ఇబ్బందులు పడుతూ బస్సుల కోసం ప్రయాణికులు ఎదురుచూడాల్సి వస్తోంది. కామారెడ్డి-మెదక్ జిల్లాలకు మండలం మీదుగా బస్సులు ప్రయాణిస్తుంటాయి. నిత్యం వందల మంది ప్రయాణాలు సాగిస్తుంటారు. ఈ మార్గంలో బస్టాండ్ ఉన్న ప్రయాణికులకు ఎలాంటి ఉపయోగం లేదు. రోజు వందలాది మంది ప్రయాణించే మార్గంలో బస్టాండ్ ఉన్న ప్రయాణికులకు ఎలాంటి ఉపయోగం లేకపోవడంతో సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిరుపయోగంగా ఉన్న ప్రయాణ ప్రాంగణాన్ని ఉపయోగంలోకి తేవాలని ప్రయాణికులు కోరుతున్నారు. మండలంగా ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా మార్పు మాత్రం రావడం లేదని కనీసం బస్టాండ్ అయినా ఉపయోగంలోకి తెచ్చి ప్రయాణికులకు ఇబ్బందుల్లేకుండా చూడాలని కోరుతున్నారు.

మరుగుదొడ్లు లేక ఇబ్బందులు

మండలకేంద్రం చౌరస్తాలో మరుగుదొడ్డి సౌకర్యాలు లేక బస్సు కోసం వేచి ఉండే ప్రయాణికులు ఒంటికి, రెంటికి వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం వందలాది మంది ప్రయాణికులతో వివిధ పనుల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చేవారితో పాటు ప్రయాణించే ప్రయాణికుల కోసం మండల కేంద్రం చౌరస్తాలో అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ప్రయాణికులు కోరుతున్నారు.



బస్టాండ్ ప్రాంతంలో గుంతల మయమైన రోడ్డు



రోడ్డుపైనే ప్రవహిస్తున్న మురికినీరు



వర్షపు నీటితో నిండిన గుంతలు

ఎటు చూసినా గుంతలే!

- పేరుకే భీమ్‌గల్ మున్సిపాలిటీ
- అస్తవ్యస్తంగా రోడ్లు, మురికి కాల్వలు
- చిరుజల్లులకే చిత్తడవుతున్న పట్టణ రోడ్లు
- నడవడానికి ప్రజలకు ఇబ్బందులు

భీమ్‌గల్, జూలై1 (ఆంధ్రజ్యోతి): అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని ఉన్నట్లు నిండా నిధులు ఉన్నా.. మున్సిపల్ కేంద్రమైన భీమ్‌గల్ పట్టణం అభివృద్ధి పనులకు నోచుకోలేకపోతోంది. భీమ్‌గల్ మున్సిపాలిటీలో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి మోక్షం లభించడం లేదు. గ్రామ పంచాయతీగా ఉన్న భీమ్‌గల్ మున్సిపాలిటీగా మారడంతో ఎంతో అభివృద్ధి జరుగుతుందన్న అనుకున్న ప్రజల ఆశలు అభివృద్ధికి ఆమడ దూరంలోనే నిలిచిపోయాయి. నూతన పురపాలక పట్టణానికి కోట్లు మంజూరు చేస్తున్నామని చెప్పుకునే నాయకుల మాటలు మూటలుగానే మిగిలిపోతున్నాయని అనడానికి పట్టణ కేంద్రంలోని వార్డులలోని రోడ్లు, మురికి కాలువలు చూస్తే అర్థమవుతోంది.

కాగితాల్లోనే ఖర్చులు.. పనులు శూన్యం

పట్టణ కేంద్రంలోని 12వ వార్డుల్లో గుంతలు, గతుకుల రోడ్లలో మొరం పోసేందుకు భారీగానే నిధులను ఖర్చు చేసినట్లు అధికారులు ఖర్చులో లెక్కలు చూయిస్తున్నారు. కానీ ఒకటి రెండు వార్డులలో తప్ప ఏ ఒక్క వార్డులలో సరైన పనులైన దాఖలాలు కనిపించడం లేదు. నందిగల్లీలో నిత్యం వందల మంది నడిచే రోడ్డు చిన్న వర్షం పడిందంటే నీరు రోడ్డుపై నిలిచి బురదమయంగా మారుతుంది. పైగా ఈ నీటిపై దోమలు నిల్వ ఉండడంతో ఈ ఇబ్బందులు కూడా కాలనీవాసులకు తప్పడం లేదు. అలాగే నాలుగో వార్డులో గతంలో ఉన్న ప్రధాన రోడ్లన్నీ కంకర తేలి గుంతలమయంగా మారింది. ఇదే రోడ్డు వెంబడి ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే విద్యార్థులు వర్షాకాలంలో ఇబ్బందులు పడుతున్నారు. అన్ని ఇబ్బందులూ కళ్ల ఎదుటే ఉండగా రోడ్లకు నిధులు ఇక్కడ ఖర్చు చేశారని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. మున్సిపల్ కార్యాలయం నుండి అంగడి బజార్ వరకు గల రోడ్డుపై కంకర తేలి వర్షం నీటితో గుంతలమయంగా మారింది. మండల పరిషత్ కార్యాలయం వెనుక కాలనీలో రోడ్డు మరీ అధ్వానంగా తయారైంది. కానీ ఏ ఒక్క నాయకుడు కానీ, అధికారి గాని ఈ రోడ్డును పట్టించుకోవడం లేదు.

రోడ్డుపై మురికి నీరు

పట్టణ కేంద్రంలోని పలు వార్డుల్లో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో మురికి నీరు రోడ్లపై ప్రవహిస్తూ దుర్గంధభరితంగా మారుతున్నాయి. ఈ విషయమై మున్సిపల్ అధికారులకు విన్నవిస్తే తాత్కాలికంగా పనులు చేపడుతున్నారు. కానీ శాశ్వత పరిష్కారం మాత్రం చూపడం లేదు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో వర్షాకాలం వచ్చిందంటే నివాస గృహాల మధ్య వర్షపు నీరు, మురికి నీరు నిల్వ ఉండి పందులు స్వైర విహారం చేస్తున్నాయి. గత ఎనిమిది నెలలుగా అంగడిబజార్ ప్రాంతంలో హనుమాన్ ఆలయం ముందు డ్రైనేజీపై ఏర్పడ్డ గుంతను మరమ్మత్తు చేయించాలని ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని ఆ కాలనీ వాసులు వాపోతున్నారు.

నిధుల దుర్వినియోగమనే ఆరోపణలపై విచారణ ఏది?

భీమ్‌గల్ మున్సిపాలిటీలో నిధులు దుర్వినియోగమైనట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ ఆరోపణపై ఉన్నతస్థాయి అధికారులు విచారణ చేయడం లేదని, చేస్తే నిధులు దుర్వినియోగం అయ్యాయా లేక పనులు జరిగాయా అనే ప్రశ్నలు ప్రజలు నుంచి విన్పిస్తున్నాయి.

రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు చేపడుతాం

● గోపు గంగాధర్, మున్సిపల్ కమిషనర్, భీమ్‌గల్

భీమ్‌గల్ మున్సిపాలిటీలో అన్నివార్డుల్లో రోడ్లు, డ్రైనేజీలను నిర్మాణాలకు రూ.11కోట్ల 50 లక్షల పనులు టెండర్ దశలో ఉన్నాయి. వాటితో 12 వార్డులలో రోడ్ల మరమ్మతు, డ్రైనేజీల నిర్మాణాలు చేపడతాం. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో అధికారులను అందుబాటులో ఉంచుతున్నాం. పట్టణంలో ఎక్కడైనా ఏ సమస్య తలెత్తినా వెంటనే పరిష్కరిస్తున్నాం.



బస్‌డిపో అసిస్టెంట్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించండి

బీర్కూర్, జూలై1 (ఆంధ్రజ్యోతి): అన్నారం, కిష్టాపూర్ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆ గ్రామాలకు చెందిన స్థానిక నాయకులు మంగళవారం బాన్సువాడ బస్సుడిపో అసిస్టెంట్స్ మేనేజర్ జగదీష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. విద్యార్థుల సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నారం, కిష్టాపూర్ గ్రామాలకు చెందిన సుమారు 60మంది విద్యార్థులు బీర్కూర్‌లో విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ప్రతీరోజు బస్సులో వెళ్లి వస్తున్నారన్నారు. అయితే బస్సు వేళకు రాకపోవడంతో విద్యార్థులు బడికి చేరుకోవడానికి ఆలస్యం అవుతుందన్నారు. దీంతో విద్యార్థులు ప్రతీరోజు క్లాస్ ఆలస్యమవుతున్నారని తెలిపారు. ప్రతీరోజు ఉదయం 8.40 గంటలకు చించోలి గ్రామానికి బస్సు వచ్చి తిరిగి బాన్సువాడకు వెళుతుందని, ఇదే బస్సు బీర్కూర్ వరకు వెళ్లేలా చర్యలు తీసుకుంటే విద్యార్థుల కష్టాలు తీరుతాయని కోరారు. ఇందులో కిష్టాపూర్ మాజీ సర్పంచ్ బాబు రావు, అన్నారం, మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి తదితరులు ఉన్నారు.

రైతులకు ఎరువుల పంపిణీ

లింగంపేట, జూలై 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శెట్పల్లిసంగారెడ్డి సొసైటీ పరిధిలో మంగళవారం 900 యూరియా బస్తాలు నిల్వ ఉన్నాయని వాటిని రైతులకు పంపిణీ చేస్తున్నట్లు సీఈవో శ్రీనివాస్ తెలిపారు. సొసైటీ పరిదిలోని రైతులకు ఎరువుల కొరత లేదని చెప్పారు. పొల్కంపేటలో 600 బస్తాలు, శెట్పల్లి సంగారెడ్డిలో 300 బస్తాలు నిల్వ ఉన్నాయని ఆయన తెలియజేశారు. యూరియా కోసం రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని చెప్పారు.



స్కూల్ యూనిఫాంను కూడుతున్న తీరును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తిచేయాలి

● కామారెడ్డి అదనపు కలెక్టర్ చందర్‌నాయక్

గాంధారి, జూలై 1 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్‌నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని పొతంగల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. గ్రామంలోని ప్లాంటేషన్, సబ్‌సెంటర్‌లను పరిశీలించారు. ఇందిరమ్మ నూతన నిర్మాణాలకు మార్కవుట్ వేయించారు. అనంతరం అంగన్‌వాడీ సెంటర్‌ను పరిశీలించి ఏ విధంగా పిల్లలు వస్తున్నారని సమస్యలు ఏమైన ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సమయపాలన పాటించాలని సూచించారు. మధ్యాహ్నభోజన పథకం పరిశీలించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యబోధన అందించాలని తెలిపారు. గ్రామంలో విద్యార్థులకు ప్రభుత్వం కుట్టిస్తున్న యూనిఫాంలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో డీపీఓ మురళి,ఎంపీడీఓ రాజేశ్వర్, ఎంపీఓ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

మక్కకు కత్తెర పురుగు

● ఆందోళనలో రైతులు

డొంకేశ్వర్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): మొక్కజొన్న పంటకు కత్తెర పురుగు కాటేస్తోంది. దీనితో పంటకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డొంకేశ్వర్ మండల పరిధిలో సోయాకు ప్రత్యామ్నాయంగా మక్క పంటను 1850 ఎకరాల్లో సాగుచేశారు. రైతులు అనేక రకాల రసాయన మందులు పిచికారీ చేసిన పంటకు పురుగు ఉధృతి తగ్గడం లేదని రైతులు వాపోతున్నారు. ప్రధానంగా మొక్కజొన్న పంటలోనే అధికంగా కత్తెర పురుగు వెంటాడుతోందని రైతులు అంటున్నారు. మక్క పంటలో కాండం తొపలికి పురుగు ప్రవేశించి కాండంలో గుజ్జుతో పాటు ఆకులను కూడా వదలకుండా తినివేయడంతో మక్కపంట ఎదుగుదల లేకుండా పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత వర్షాకాల సంవత్సరం పంట మొలకెత్తిన నుంచే కత్తెర పురుగు వదలడం లేదు. దీంతో మక్క పంటను వర్షాకాలంలో సాగు చేశారు. ధర మంచిగా ఉందన్న రైతుల ఆశలకు ఆవిరయ్యాయి. వేసినా పంటను కాపాడుకోవడానికి రైతులు నానా తంటలు పడుతున్నారు. పంట మొలకెత్తిన నుంచే కత్తెర పురుగు ప్రభావం మొదలవ్వడంతో కొంతమంది రైతులు పురుగు నివారణ కోసం రైతులు మందులను పిచికారీ చేస్తున్నారు. మరికొంత మంది రైతులు గుళికలు వాడుతున్నారు. అయిన కూడా పురుగు ఉధృతి తగ్గడం లేదని రైతులు వాపోతున్నారు. ఈ పురుగు ఉధృతి కారణంగా దిగుబడి తగ్గే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.



కత్తెర పురుగు సోకిన మక్కపంట



మక్కపంటకు తెగుళ్ల నివారణకు పురుగు మందు పిచికారీ

సరైన సమయంలో పిచికారీ చేసుకోవాలి

మొక్కజొన్న మొలకెత్తిన సమయం నుంచి 60 రోజుల వరకు పురుగు ప్రభావం ఉంటుంది. కత్తెర పురుగు నివారణ కోసం సరైన సమయంలో రైతులు మందులను పిచికారీ చేసుకోవాలి. లేనిపక్షంలో కత్తెర పురుగు ప్రభావంతో పంట దిగుబడిపై ప్రభావం చూపుతోంది. 15 నుంచి 20 రోజులకు ఒక్కసారి 30 రోజుల నుంచి 45రోజుల వరకు ఒకసారి ఇమామెక్టిన్ బెంజోయేట్ 5శాతం ఎస్‌జీ 150 గ్రాములు ఎకరానికి లేదా ఇమామెట్టిన్ జెంబోయేట్ 1.5శాతం ఎస్‌జీ, ప్రొపెనోపాస్ 35శాతం డబ్ల్యుడీజీ 300 గ్రాములు ఎకరానికి లేదా స్పైనోటారామ్ 100ఎంఎల్ ఎకరానికి లేదా నోవాలూరన్, ఇమోమెక్టిన్ బెంజోయిట్ లేదా నోవాలూ రన్, ఇండెక్సికార్బ్ 300ఎంఎల్ ఎకరానికి సరైన సమయంలో పిచికారీ చేసి పంటను కాపాడుకోవాలని మండల వ్యవసాయాధికారి మధుసూదదన్ సూచిస్తున్నారు.

రసాయన ఎరువులకు బాగా అవుతోంది

● చిన్నారెడ్డి, రైతు, గాదెపల్లి



మక్క పంటలో కత్తెర పురుగు ప్రభావం ఎక్కువగా ఉంది. ఎన్ని మందులు పిచికారీ చేసినా పురుగు ఉధృతి తగ్గడం లేదు. రసాయన ఎరువులకు భారీగా ఖర్చు అవుతోంది. మక్కకు మంచి రేటు ఉందని సోయకు బదులుగా 5వ ఎకరాలు మక్క వేశాను. పంట మొలకెత్తిన నుంచి తెగుళ్ల ప్రభావం ఎక్కువగా ఉంది. ఈ ప్రభావంతో పంట దిగుబడి తగ్గే అవకాశం ఉంది.

శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో ప్రత్యేక సింధూర పూజలు

● భక్తులతో కిటకిటలాడిన ఆలయం



ఆలయంలో కాలభైరవస్వామి విగ్రహం

రామారెడ్డి, జూలై1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాల భైరవస్వామి ఆలయంలో మంగళవారం సింధూర పూజలు నిర్వహించారు. ఆలయ పురోహితులు శ్రీనివాస్‌శర్మ మంత్రోచ్ఛారణలతో సంతతధారాభిషేకం, పాలాభిషేకం, సింధూర, ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయంలో ఓంఓం భైరవ.. ఓం కాలభైరవ అంటూ ప్రత్యేక పూజలు, పాటలు, హోమం, యజ్ఞం, జెండా ఆవిష్కరణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ రకాల పూజలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో స్వామివారి విగ్రహాన్ని అలంకరించారు. జిల్లాతోపాటు హైదరాబాద్, నిజామాబాద్, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, మెదక్, సిద్దిపేట, జగిత్యాల తదితర జిల్లాల భక్తులు అధిక సంఖ్యలో హాజరైన మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు రూ.8,586లతో తయారు చేసిన దండను స్వామివారికి వేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బుర్ర ప్రభురాంచంద్రం గుప్తా, ఆలయ మాజీ చైర్మన్‌లు దోమకొండ శ్రీనివాస్ గుప్తా, గంజి సతీష్ గుప్తా, రాజకీయ నాయకులు, వ్యాపారులు, వైద్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

● ఆలయంలో పూజలు చేసిన డీఎస్పీ

కాలభైరవ స్వామి ఆలయంలో కామారెడ్డి డీఎస్పీ చైతన్యరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పురోహితులు బజాభజంత్రీలతో ఆమెకు స్వాగతం పలికారు. ఆలయ అభివృద్ధి, ఆలయ విశిష్టత గురించి ఆమెకు పురోహితులు వివరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి అనంతకాలంలోనే అభివృద్ధికి నోచుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కామారెడ్డి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రమణ, రామారెడ్డి ఎస్సై రాజారాం, పోలీసులు పవన్, ఆలయ ఈవో బుర్ర ప్రభురాంచంద్రం గుప్తా, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, సిబ్బంది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



డీఎస్పీకి మెమొంటో అందజేస్తున్న ఈవో ప్రభురాంచంద్రం గుప్తా

పశు పోషకులకు అభయమేదీ?

- జిల్లాలో పశుపోషణపై తగ్గుతున్న ఆసక్తి
- ప్రకృతి వైపరీత్యాలతో ప్రాణాలు కోల్పోతున్న జీవాలు
- బీమా లేక నష్టాలు



రైలు ప్రమాదంలో గాయపడ్డ గేదె

కోటగిరి, జూలై1 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలో పశుపోషణపై ఆసక్తి తగ్గుతోంది. బీమా పథకాలు ప్రభుత్వం తరపున సరైన తోడ్పటు లేకపోవడమే ఇందుకుకారణం అనే అభిప్రాయం పశుపోషకుల నుంచి వ్యక్తమవుతోంది. అనుకోని ప్రమాదంలో పశువు మృతి చెందితే ఏమీ చేయలేని పరిస్థితి రైతుది. బోధన్ డివిజన్ పరిధిలో గత రెండు నెలల్లో విద్యుదాఘాతం, ప్రకృతి వైపరీత్యాలకు పదుల సంఖ్యలో పశువులు, గొర్రెలు మృత్యువాత పడ్డాయి. నవీపేట మండలంలో రైలు ప్రమాదంలో సుమారు పదికి పైగా గేదెలు మృతిచెందాయి. రుద్రూరు మండలంలోని రాణంపల్లి గ్రామంలో వ్యవసాయ పొలంలో విద్యుత్ షాక్‌కు గురై విలువైన గేదెలు మృతి చెందాయి.

● ప్రత్యేక పరిస్థితుల్లోనే..

విద్యుదాఘాతంతో మృతి చెందినప్పుడు మేక, గొర్రెకు 7వేలు, గేదెలు, ఎద్దులకు 40వేల రూపాయల చొప్పున ట్రాన్స్‌కో పరిహారం ఇవ్వాలి. ప్రకృతి వైపరీత్యాలు ఇతర సందర్భాలు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుంటే తప్ప పరిహారం అందదు. ఉమ్మడి జిల్లాలో అనేక చోట్ల నిత్యం రైతులకు సంబంధించిన ఎద్దులు, గొర్రెలు, మేకలు, ఆవులు, గేదెలు మృతి చెందితే ఇప్పటి వరకు ఏ రైతుకు పరిహారం అందిన దాఖలాలు లేవు. బీమా ఉంటే ప్రమాదాల్లో పశువులు చనిపోతే కనీసం ఆర్థిక భరోసా ఉంటుందని రైతులు అభిప్రాయపడుతున్నారు.

● రుణం తీసుకుని కొనుక్కుంటేనే

ప్రభుత్వం పశువుల బీమా పథకం ఏర్పాటు చేయలేదు. ప్రభుత్వం సంక్షేమ పథకాలలో భాగంగా రాయితీపై అందించే పశువులు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, బ్యాంకు లింకేజీ ద్వారా రుణం తీసుకుని పశువులు కొనుగోలు చేస్తే మాత్రమే బీమా వర్తింపజేస్తున్నారు. కొన్ని ప్రైవేట్ కంపెనీలు గొర్రెలకు 274 రూపాయలు, పొట్టేలకు 312 రూపాయల చొప్పున ప్రీమియం తీసుకుని బీమా చేస్తున్నాయి. ఏదైనా కారణంతో మృతి చెందితే పోస్టుమార్టం రిపోర్ట్ తప్పనిసరి. ఒక్కో గొర్రెల కాపరికి వందలాదిగా గొర్రెలు ఉండడం వల్ల ప్రీమియం చెల్లించడం భారమై వెనుకంజ వేస్తున్నారు. పాడి పశువులకు డెయిరీ యాజమాన్యాలు బీమా కల్పిస్తున్నాయి. ఇది రాష్ట్రమంతా కలిపినా 10శాతం దాటలేదు.



రాణంపల్లిలో విద్యుత్ షాక్‌కు గురైన మృతి చెందిన గేదె

గోపాల మిత్రులకు బీమా సౌకర్యం కల్పించాలి

● కృష్ణ గౌడ్, గోపాల మిత్ర, జాడి



పాడి పరిశ్రమ అభివృద్ధిలో గోపాల మిత్రుల సేవలు నిరంతరం కొనసాగుతున్నాయి. పాడి పశువులకు ప్రమాదాలు, వ్యాధులు సంభవించిన సమయంలో వైద్యం చేసేందుకు వెళ్లే క్రమంలో గోపాలమిత్రలు ప్రమాదాల బారిన పడుతున్నారు. రోడ్డు ప్రమాదాల్లో పలువురు చనిపోయిన సందర్భాలు ఉన్నాయి. గోపాల మిత్రలకు సైతం ప్రభుత్వం ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలి.

రైతులకు సరిపడా యూరియా సరఫరా చేస్తాం

● జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్



అడ్లూర్ ఎల్లారెడ్డిలో తనిఖీలు నిర్వహిస్తున్న డీఏవో

సదాశివనగర్, జూలై1(ఆంధ్రజ్యోతి): రైతులకు సరిపడా యూరియా సరఫరా చేస్తామని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని కామారెడ్డి జిల్లా వ్యవసాయాధికారి తిరుమల ప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని సదాశివనగర్, అడ్లూర్ ఎల్లారెడ్డి, పద్మాజీవాడి సహకార సంఘాల్లో యూరియా నిల్వలను రాత్రివరకు తనిఖీ చేశారు. జిల్లాలో యూరియాకు కొదవలేదని రైతులకు సకాలంలో సరిపడా యూరియా సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. కొందరు రైతులు అవసరానికి మించి నిల్వ చేసుకుంటున్నారని దీంతో కొరత ఏర్పడటానికి కారణం అవుతున్నారని అన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి, చైర్మన్లు, సీఈవోలు ఉన్నారు.



బెల్లయ్య నాయక్‌ను సన్మానిస్తున్న సుభాష్‌జాదవ్ తదితరులు

రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్‌కు ఘన సన్మానం

నిజామాబాద్ అర్బన్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్‌ను జిల్లా కాంగ్రెస్ ఎస్టీసెల్ నాయకులు ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. నగర కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షుడు సుభాష్‌జాదవ్, ఐడీసీఎంఎస్ మాజీ చైర్మన్ తారాచంద్‌నాయక్, కేతావత్ యాదగిరి, చంద్రునాయక్ తదితరులు ఆయనను సన్మానించిన వారిలో ఉన్నారు.

బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ధన్‌పాల్



శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యేలు ధన్‌పాల్, రాకేష్‌రెడ్డి

సుభాష్‌నగర్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా నూతనంగా నియమించబడ్డ ఎన్.రాంచందర్‌రావుకు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని వేదాకన్వెన్షన్‌లో నిర్వహించిన రాష్ట్ర అధ్యక్షుడు జాతీయ కౌన్సిల్ సభ్యుల ఎన్నికల్లో నూతనంగా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన రాంచందర్‌కు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. రాంచందర్‌కు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉందని అన్నారు. పార్టీ శ్రేణులను సమన్వయం చేసి పార్టీని ముందుకు తీసుకెళ్తారన్నారు. తెలంగాణలో నూతన రాష్ట్ర అధ్యక్షుడి నాయకత్వంలో బీజేపీ మరింత బలపడుతుందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అధిక సీట్లు సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాంచందర్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడే దిశగా పార్టీ ముందుకు సాగుతుందని విశ్వాసం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లే బాధ్యతను నూతన అధ్యక్షుడు విజయవంతంగా నెరవేరుస్తారని ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త ఆశాభావం వ్యక్తం చేశారు.

ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం



రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో డాక్టర్లను సన్మానిస్తున్న దృశ్యం

నిజామాబాద్ అర్బన్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నిజామాబాద్ ఆధ్వర్యంలో నగరంలో వైద్య సేవలు అందిస్తున్న పలువురు డాక్టర్లను ఘనంగా సన్మానించారు. మంగళవారం ఖలీల్‌వాడిలోని రెడ్‌క్రాస్ భవన్‌లో రెడ్‌క్రాస్ కార్యకలాపాలు క్రియాశీలకంగా పాల్గొంటూ, రక్తదాన శిబిరాలు, థలసేమియా రోగుల చికిత్స, ఆరోగ్య శిబిరాల్లో సహకరించిన వైద్యులను ఈ సందర్భంగా సన్మానించారు. రెడ్‌క్రాస్‌తో భాగస్వామ్యం ఉన్న డాక్టర్లు టి.జీవన్‌రావు, టి.నాగేశ్వర్‌రెడ్డి, కౌలయ్య, రవీంద్రనాథ్‌సూరి, రాజేష్, నీలిరాంచందర్, కవితారాణి, బొగ్గుల రాజేష్, కొట్టూర్ శ్రీశైలం, అశ్విన్‌కుమార్‌రెడ్డి, జమాల్‌పూర్ రాజశేఖర్‌లను ఈ సందర్భంగా సత్కరించారు. డాక్టర్లు తమ వైద్య సేవలతో పాటు సమాజానికి నిస్వార్థంగా సేవలు అందించడంలో రెడ్‌క్రాస్‌కు ఎంతో మద్దతుగా నిలుస్తున్నారని రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షుడు బుస్స ఆంజనేయులు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోటరాజశేఖర్, కోశాధికారి కరిపె రవీందర్, అరుణ్‌బాబు, పోచయ్య, రామకృష్ణ, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్లను సన్మానించిన లయన్స్ క్లబ్ ఆఫ్ డైమెండ్స్

నిజామాబాద్ అర్బన్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): డాక్టర్స్‌డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ డైమెండ్స్ ఆధ్వర్యంలో మంగళవారం 8 మంది డాక్టర్లను సన్మానించారు. డాక్టర్లు కనిపించే దేవుళ్లతో సమానం అని సమాజంలో డాక్టర్ల వృత్తికి ఉన్న గౌరవం మరే వృత్తికి లేదని లయన్స్ క్లబ్ ఆఫ్ డైమెండ్ ప్రతినిధులు అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ డైమెండ్స్ ప్రతినిధులు సత్యప్రసాద్, కెవి రవికుమార్, ఎర్రం శ్రీనివాస్, బంటు బలరాం, వెంకటేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

రోటరీక్లబ్ ఆఫ్ జెమ్స్ ఆధ్వర్యంలో సన్మానం

నిజామాబాద్ అర్బన్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): రోటరీక్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ నూతన కార్యవర్గం మంగళవారం మొదటి అధికారిక కార్యక్రమంగా డాక్టర్స్‌డేతో పాటు చార్టెడ్ అకౌంటెంట్స్‌డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజానికి అసమాన సేవలు అందిస్తున్న వైద్యులను వారి ఆసుపత్రులకు వెళ్లి ప్రత్యేకంగా సన్మానించారు. నగరంలోని డాక్టర్లు అనంత్‌కులకర్ణి, పద్మజ కులకర్ణి, డాక్టర్ సీనునాయక్, సందీప్‌రావు, ధన్‌పాల్ వినయ్, గవస్కర్‌లతో పాటు చార్టెడ్ అకౌంటెంట్లు పాల్తి రచిత్‌కుమార్, మహేందర్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పాకాల నర్సింహారావు మాట్లాడుతూ డాక్టర్లు సమాజంలో జీవ రక్షకులుగా నిలుస్తున్నారని వారి సేవలు అన్ని వర్గాల ప్రజలకు వెలకట్టలేనివన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

వైద్యులను సన్మానించిన తెలుగు వెలుగు సమైక్య

నిజామాబాద్ కల్చరల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): డాక్టర్స్‌డేను పురస్కరించుకొని తెలుగు వెలుగు సమైక్య పలువురు డాక్టర్లను ఘనంగా సన్మానించింది. మంగళవారం సంస్థ కార్యాలయంలో జరిగిన డాక్టర్స్‌డే కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ప్రముఖ కవి విపిచందన్‌రావులు బుగ్గన్న, భాస్కర్‌రాజు, లింగం, సత్యపాల్, చంద్రశేఖర్‌లను శాలువ, మెమొంటోలతో సత్కరించారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ విజేతలుగా రంగారెడ్డి, నిజామాబాద్ జట్లు

సుభాష్‌నగర్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర 11వ జూనియర్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ విజేతగా రంగారెడ్డి జట్టు, రన్నర్‌గా నిజామాబాద్ జట్టు నిలిచాయి. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాగారం స్టేడియంలో ఈనెల 28 నుంచి నిర్వహించిన పోటీలు నిర్వహించారు. మంగళవారం జరిగిన ఫైనల్ పోటీలో రంగారెడ్డి, నిజామాబాద్ జట్లు తలపడగా 4-2 తేడాతో రంగారెడ్డి జట్టు విజయం సాధించింది. మూడో స్థానం కోసం పోటీలో మహబూబ్‌నగర్ జట్టు, వనపర్తి జట్టు తలపడ్డాయి. ఈ పోటీలో మహబూబ్‌నగర్ జట్టు విజయం సాధించింది. ఈ పోటీల విజేతలకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయిచైతన్య బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని అన్నారు. రాష్ట్రస్థాయి క్రీడలను నిజామాబాద్ జిల్లాలో నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడాకారులు తమకు అందివచ్చిన అవకాశాలను వినియోగించుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిలో మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు మహేందర్‌రెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య, ఫుట్‌బాల్ అధ్యక్షుడు మీర్ ఫారుఖ్ అలీ, సెక్రెటరీ ఎంఎ జావిద్ తదితరులు పాల్గొన్నారు.



బహుమతులను అందజేస్తున్న సీపీ సాయిచైతన్య



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

లేబర్ కోడ్‌లను రద్దు చేసేంత వరకూ పోరాటం కొనసాగుతోంది

● సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి

నిజామాబాద్ కల్చరల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం కొత్తగా రూపొందించిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసేంతవరకు కార్మికులు ఐక్యంగా పోరాటం కొనసాగించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో వివిధ కార్మిక సంఘాలు నిర్వహించిన సమావేశంలో సార్వత్రిక సమ్మె కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ ప్రయోజనాల కోసం పనిచేస్తుంది తప్ప కార్మికులను పట్టించుకోవడం లేదని విమర్శించారు. గతంలో కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి దానికి బదులుగా కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువస్తుందని అన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రెంజల్ మండలం నీలా గ్రామం లిఫ్ట్ ఇరిగేషన్, జాన్కంపేట్, సారంగపూర్, నెహ్రూనగర్‌లో గ్రామ పంచాయతీ కార్మికుల లిఫ్ట్ ఇరిగేషన్ కార్మికుల, విత్తన శుద్ధి చేసే కార్మికులు సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల ఉద్యమాన్ని దెబ్బతీయడానికి రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి కార్మికుల మధ్య కులం, మతం, అస్తిత్వ భావజాలంతో బీజేపీ ప్రయత్నిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఫసియుద్దీన్, అక్బర్, చిన్నలాలు, సాయవ్వ, ఆసియా, గంగారాం, భూదేవి అవ్వ, విజయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో 11 మందికి జైలు

● ఆరుగురికి జరిమానా

నిజామాబాద్ అర్బన్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ 11 మందికి జైలు శిక్ష 6 గురికి జరిమానా విధించినట్లు నిజామాబాద్ ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి తెలిపారు. సీపీ సాయిచైతన్య ఆదేశాల మేరకు వాహనాల తనిఖీలు నిర్వహించగా డ్రంకన్‌డ్రైవ్‌లో పట్టుబడ్డ 17 మందిలో 11 మందికి జైలు శిక్ష, 6 గురికి జరిమానా విధిస్తూ స్పెషల్ జ్యుడిషియల్ రెండవ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ శిక్ష విధించినట్లు తెలిపారు. ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదని వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన పత్రాలను సక్రమంగా ఉంచుకోవాలన్నారు.

రైతాంగ పోరాటాల బలోపేతానికి మహాసభలు

సిరికొండ జులై 1 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో రైతాంగ పోరాటాలను బలోపేతం చేయడానికే మహాసభలను నిర్వహిస్తున్నట్లు ఏఐయుకెఎస్ రాష్ట్ర కార్యదర్శి బి.దేవరాం ఒక ప్రకటనలో తెలిపారు. మోర్తాడ్ మండల కేంద్రంలో ఈ నెల 4న యాదగిరి నగర్‌లో ఏర్పాటు చేస్తున్న నిజామాబాద్ రూరల్, కామారెడ్డి జిల్లాల ఏఐయుకెఎస్ మహాసభను నిర్వహిస్తున్నందున రైతులు విజయవంతం చేయాలని ప్రకటనలో కోరారు.ఈ మహాసభలో గతంలో చేపట్టిన ఉద్యమ నివేదకను సమీక్షించుకుని భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందించుకుంటామని పేర్కొన్నారు. అనంతరం నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకుంటామని ఆయన తెలిపారు.ఈ మహాసభలలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, సీపీఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు రామకృష్ణ, జిల్లా నాయకులు కిషన్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని ఆయన తెలిపారు.

13న ఊర పండుగ

నిజామాబాద్ కల్చరల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): దుష్టశక్తులు దరి చేరకుండా అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో ప్రతియేటా నిర్వహించే ఊరపండుగను ఈనెల 13న నిర్వహిస్తున్నట్లు సర్వసమాజ్ ఉత్సవ కమిటీ కన్వీనర్ రాంబర్తి గంగాధర్, కార్యదర్శి బంటు రాజేశ్వర్‌లు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సర్వసమాజ్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఊరపండుగ, బండారు పై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో ఎలాంటి దుష్టశక్తులు రాకుండా ఉండాలని వేడుకుంటూ నిర్వహించే ఊరపండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. 8వ తేదీన మంగళవారం ఎల్లమ్మగుట్ట బొబ్బిలి వీధిలో బండారు కార్యక్రమాన్ని, 13న ఊరపండుగను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ కులసంఘాల నాయకులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మె పోస్టర్ల ఆవిష్కరణ



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

నిజామాబాద్ కల్చరల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జూలై 9న నిర్వహించతలపెట్టిన దేశ వ్యాప్త సమ్మె పోస్టర్లను టీయూసీఐ అధ్యక్షుడు నరేందర్, కార్యదర్శి సుధాకర్ ఆవిష్కరించారు. మంగళవారం ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కోటగల్లి శ్రామికభవన్‌లో జరిగిన కార్యక్రమంలో పోస్టర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మికుల గొంతు కోస్తుందని అన్నారు. అన్ని రకాల ధరలు పెరుగుతున్నాయి కానీ వేతనాలు మాత్రం పెరగడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా రూపొందించిన చట్టాలను అమల్లోకి తేవడం వల్ల కార్మికుల హక్కులు హరించుకుపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్త జూలై 9న ప్రజాసంఘాల పిలుపు మేరకు నిర్వహించతలపెట్టిన ఒక్కరోజు సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర్, కిషన్, సాయన్న, కిరణ్, రవికుమార్, గంగాధర్, చరణ్, లింగం పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన సమాజం కోసం కృషి చేద్దాం

సిరికొండ జులై 1 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకుని ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషిచేద్దామని సిరికొండ మండల వైద్యాధికారి అరవింద్‌రామ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సిరికొండలో మండల వైద్యాధికారి అరవింద్‌రామ్‌ను, సీనియర్ ఆర్‌ఎంపీలు లక్ష్మీరాజంను సత్యాశోధక్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ఆర్.నర్సయ్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌రామ్ మాట్లాడుతూ.. సమాజంలో వైద్య వృత్తి చాలా పవిత్రమైందన్నారు. తల్లిదండ్రుల జన్మనిస్తే వైద్యులు పునర్జన్మని స్తారన్నారు. ముఖ్యంగా ప్రజలు ఆరోగ్య పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలంత ఆరోగ్య సూత్రాలను పాటించి ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషి చేయాలని కోరారు. విద్యార్థులు ప్రాథమిక పాఠశాల నుంచే చదవు పట్ల శ్రద్ధ వహించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన కోరారు.

వ్యక్తిత్వ వికాస నిపుణులు పట్టాభిరాం మృతి తీరనిలోటు

నిజామాబాద్ కల్చరల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ మెజిషియన్ వ్యక్తిత్వ వికాస నిపుణులు బివి పట్టాభిరాం మృతి తీరనిలోటు అని జిల్లాకు చెందిన పలువురు సంతాపం వ్యక్తం చేశారు. మెజిషియన్‌యే కాకుండా యువతకు వ్యక్తిత్వ అంశాల్లో సూచనలు అందించి వారి అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. మెజిషియన్ రంగానికి ఆయన చేసిన సేవలు ప్రముఖ మెజిషియన్ జాదురంగనాథ్ గుర్తు చేసుకున్నారు.

గ్రూపు రాజకీయాలు పక్కన పెట్టి సమన్వయంతో పనిచేయాలి

(మూడో పేజీ తరువాయి)

బోర్డును ప్రారంభించడం తగదన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ.. జగిత్యాల నుంచి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులను తరలిస్తామని అన్నారు. జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత రావు మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను గ్రామీణ ప్రజలకు వివరించాలని పార్టీ నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి, తాహెర్ బిన్ హందాన్, అన్వేశ్‌రెడ్డి, కేశ వేణు, నాయకులు అరికెల నర్సారెడ్డి, సునీల్ రెడ్డి, నాగేశ్‌రెడ్డి, ఎనుగు రవీందర్‌రెడ్డి, ఈరవత్రి అనిల్, శ్రీనివాస్, ముప్ప గంగారెడ్డి, ఆకుల లలిత, తారచంద్ నాయక్, రాంబోపాల్, మునిపల్లి సాయిరెడ్డి, వినయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

(మూడో పేజీ తరువాయి)

ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న తోడ్పాటుకు అర్హులైన మైనార్టీ మహిళలు వాటిని వినియోగించుకునేలా చూడాలన్నారు. మైనార్టీలపై దాడులు జరిగిన సందర్భాల్లో పోలీసు అధికారులు సత్వరమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ముస్లీం స్మశాన వాటికలకు అవసరమైన స్థలాలను కేటాయించాలన్నారు. అనంతరం మైనార్టీ వర్గాల నుంచి కమీషన్ చైర్మన్ వివిధ సమస్యలపై వినతులు స్వీకరించారు. ఈ సమావేశంలో నిజామాబాద్ ఆర్‌డీవో రాజేందర్‌కుమార్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిణి కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీత పుస్తకం అందజేత

నిజామాబాద్ కల్చరల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): భగవద్గీత గ్రంధాన్ని అన్ని వర్గాల ప్రజలకు చేరువ చేయాలని ఉద్దేశ్యంతో ప్రముఖ కవి విశ్రాంత అధ్యాపకుడు దయానంద్ అమెరికాలో పలువురికి భగవద్గీత పుస్తకాన్ని అందజేశారు. మంగళవారం అమెరికాలోని టెక్సాస్, డల్లాస్, తదితర ప్రాంతాల్లో భగవద్గీత పుస్తకాన్ని అమెరికాలోని భారతీయులతో పాటు అమెరికన్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవద్గీత పుస్తకం ప్రతీరోజు చదవాల్సిన గ్రంథం అని అన్నారు. ఎన్నో సమస్యలకు భగవద్గీత దారి చూపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సందీప్, రవళి, వెన్నెల, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

ఓడి చేస్తున్న కండక్టర్లకు రిలీవ్

● కండక్టర్ పనే చేయాలంటూ

ఇటీవల ఉన్నతాధికారుల ఉత్తర్వులు



సుభాష్‌నగర్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): కండక్టర్లను ఆర్టీసీ యాజమాన్యం తమ అవసరాలకు నిమిత్తం వివిధ రూపాల్లో కండక్టర్లను వాడుకునేవారు. ఇటీవల ఆర్టీసీ యాజమాన్యం ఇతర డ్యూటీలు చేస్తున్న కండక్టర్లు వెంటనే కండక్టర్ల డ్యూటీ చేయాలంటూ ఉత్తర్వులు జారీ చేశారు. గత కొన్ని రోజుల క్రితం ఆర్టీసీ ఉన్నతాధికారులు ఉత్తర్వులను జారీ చేసిన నేపథ్యంలో రీజియన్‌కు చెందిన ఉన్నతాధికారులు ఇతర డ్యూటీలు చేస్తున్న కండక్టర్లు వెంటనే కండక్టర్ డ్యూటీలో చేరాలని ఆదేశాలు జారీ చేశారు. ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేసి చాలా రోజులు అవుతున్నా మంగళవారం రీజియన్ అధికారులు కండక్టర్లను రిలీవ్ చేయడంతో ఇతర డ్యూటీలు చేస్తున్న కండక్టర్లు వారి యథాస్థానాలకు వెళ్లారు. రీజియన్‌లోని కార్గోలో పనిచేస్తున్న సుమారు 9 మందికి పైగా కండక్టర్లు వారి కండక్టర్ డ్యూటీకి పంపారు. ఇదే కాకుండా నిజామాబాద్ రీజియన్‌లోని ఆరు డిపోలలో వివిధ స్థానాల్లో పనిచేస్తున్న కండక్టర్లు సైతం వారి యథా స్థానంలో విధులకు హాజరయ్యారు. ఇదిలా ఉంటే ఆర్‌ఎం కార్యాలయంలో, డీఎం కార్యాలయంలో పనిచేస్తున్న కండక్టర్లు మాత్రం ఆఫీస్ కార్యాలయాల్లోనే పనిచేస్తున్నారు. ఆర్టీసీలో కార్యాలయంలో పనిచేసే జూనియర్ అసిస్టెంట్ తదితర పోస్టులు ఇప్పటి వరకు ఆర్టీసీ యాజమాన్యం భర్తీ చేయకపోవడంతో వారి స్థానంలో కండక్టర్లు కార్యాలయాల్లో పనిచేశారు. ఇటీవల ఆర్టీసీ యాజమాన్యం 1200 మంది కండక్టర్లకు డిపార్ట్‌మెంటల్ టెస్ట్‌లను నిర్వహించి జూనియర్ అసిస్టెంట్, అకౌంటెంట్ తదితర విభాగాల్లో వారిని నియమించేందుకు పరీక్షలు నిర్వహించింది. వీటిలో చాలా మంది కండక్టర్లు తమ ప్రతిభను చాటుకున్నారు. వీరిని కూడా త్వరలో నియమించేందుకు ఆర్టీసీ యాజమాన్యం ప్రణాళికలు రచిస్తుంది. వారికి శిక్షణ పూర్తికాగానే ఆర్టీసీ ఆర్‌ఎం కార్యాలయం, డీఎం కార్యాలయంలో పనిచేస్తున్న కండక్టర్లను సైతం వారి యథాస్థానాలకు పంపనున్నట్లు సమాచారం.

నోటిఫికేషన్ విడుదల

డిచ్‌పల్లి, జూలై 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని 2024-25 విద్యసంవత్సరం బీఈడీ, బీపీఈడీ 4,2వ సెమిస్టర్ రెగ్యులర్ విద్యార్థులు బ్యాక్ లగ్ 2021 విద్యార్థులకు 1,2,3 సెమిస్టర్ పరీక్ష ఫీజు 14 జులై లోపు చెల్లించవచ్చునని 100 అపరాధ రుసుముతో జూలై 15 వరకు చెల్లించుకోవచ్చునని పరీక్షల నియంత్రణాధికారి సంపత్ కుమార్ తెలిపారు. వివరాలకు వర్సిటీ వెబ్‌సైట్ సంప్రదించాలన్నారు.



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

అంతర్జాతీయ స్థాయిలో విస్తరించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలు

● టీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి

డిచ్‌పల్లి, జూలై 1 (ఆంధ్రజ్యోతి): స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ విశ్వవిద్యాలయం బ్రాంచ్ మేనేజర్ శివనారాయణ సింగ్, విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.యాదగిరి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ యాదగిరి మాట్లాడుతూ.. 1955 ఇంపీరియల్ బ్యాంకు నుంచి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా ఆవిర్భవించి గడిచిన 70 సంవత్సరాలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన సేవలందిస్తూ వినియోగదారుల మన్ననలు పొందుతుందన్నారు. తెలంగాణ విశ్వవిద్యాలయానికి రూ.8లక్షల విలువైన అంబులెన్స్ వాహనాన్ని అందించినందుకు రిజిస్ట్రార్ బ్యాంక్ మేనేజర్‌ను, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ మామిడాల, కంట్రోలర్ కె.సంపత్‌కుమార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ సాయాగౌడ్, ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ పాతనాగరాజు, ఆచార్య ఆరతి, పీఆర్‌వో పున్నయ్య, బ్యాంకు సిబ్బంది రవీందర్ రాథోడ్, గిరిప్రసాద్, రమా తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.210	రూ.260	రూ. 280
వెన్‌కాబ్(కిలో)	రూ.220	రూ.270	రూ. 290

బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.97,900	రూ.90,300	రూ.1085

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1 : కన్నప్ప (11.20, 3.00, 6.40, 10.20)
స్క్రీన్-2 : కుబేరా (11.40, 3.20, 7.00, 10.40)
స్క్రీన్-3 : ఎఫ్-1 ది మూవీ (తెలుగు) (10.05, 1.20)
: మార్గన్ (4.35)
: ఎఫ్-1 ది మూవీ (ఇంగ్లీష్) (7.25, 10.40)
స్క్రీన్-4 : సితారే జమీన్ పర్ (హిందీ) (10.10, 4.30, 10.50)
: మా (హిందీ) (1.35, 7.55)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : కన్నప్ప (11.00, 3.40, 7.10, 10.35)
స్క్రీన్-2 : కుబేరా (1.20, 7.20, 10.30)
: మార్గన్ (4.30)
స్క్రీన్-3 : కుబేరా (10.30, 4.45)
: కన్నప్ప (1.35)
: మార్గన్ (7.50, 10.30)

దేవి : కన్నప్ప (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : కుబేరా (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : మా (హిందీ) (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహల్: మార్గన్ (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్